వైభవంగా భోగి..

తెలుగు వారి పెద్ద పండుగ అయిన సంక్రాంతి సందర్భంగా తొలి పండుగ భోగిని శనివారం అన్ని మండలాల్లోని ప్రజలు ఘనంగా నిర్వహించుకున్నారు. తెల్లవారుజామున నిద్ర లేచి, స్నానాలు ఆచరించి, భోగి మంటలు వెలిగించి.. పాత వస్తువులను అందులో వేశారు. కీడు తొలగిపోవాలని కోరుకుని మంటల చుట్టూ తిరుగుతూ.. ఆటపాటలతో సందడి చేశారు. చిన్నా, పెద్ద తేడా లేకుండా అందరూ ఈ వేడుకల్లో పాల్గొన్నారు.

– సాక్షి నెట్‌వర్క్


మధిర: స్విమ్మర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో భోగి మంటలు


సత్తుపల్లిటౌన్: సత్తుపల్లిలో..


తల్లాడలో గంగిరెద్దుల ఆటలు


ముదిగొండ: కమలాపురంలో..


ఎర్రుపాలెం: తక్కెళ్లపాడులో భోగి మంటలు వద్ద మహిళలు, చిన్నారులు


వైరారూరల్: అష్టగుర్తిలో..


కారేపల్లి: ఎర్రబోడు గ్రామంలో టగ్‌ఆఫ్‌వార్ (తాడులాగుట) ఆట ఆడుతున్న దృశ్యం

క్లుప్తంగా

క్రికెట్ విజేతలకు బహుమతుల ప్రదానం


విజేతలకు బహుమతులు అందజేస్తున్న సీఐ హనూక్

పెనుబల్లి: పెనుబల్లి క్రికెట్ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉమ్మడి ఖమ్మంజిల్లా, ఎన్టీఆర్ జిల్లాస్థాయి క్రికెట్ పోటీల విజేతలకు సత్తుపల్లి రూరల్ సీఐ సీహెచ్ హనూక్, ఎస్సై జి.సూరజ్‌లు బహుమతులు ప్రదానం చేశారు. పోటీల్లో మొదటి స్థానంలో నిలిచిన తిరువూరు జట్టుకు మెమొంటోతో పాటు రూ.20,116 నగదు బహుమతిని, ద్వితీయ స్థానంలో నిలిచిన జూలూరుపాడు జట్టుకు మెమొంటోతోపాటు రూ.15 వేల నగదు బహుమతిని సీఐ చేతుల మీదు అందించారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు శ్రీనివాసరావు, వెంకటేశ్వరరావు, ప్రసాద్, రాజ తదితరులు పాల్గొన్నారు.

ప్రధానమంత్రికి కృతజ్ఞతలు


మాట్లాడుతున్న ఏలూరి నాగేశ్వరరావు

మధిర: సంక్రాంతి పండుగ కానుకగా వందే భారత్ రైల్‌ను ప్రారంభిస్తున్న భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోదీకి జిల్లా ప్రజల తరపున కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు బీజేపీ మధిర అసెంబ్లీ కన్వీనర్ ఏలూరి నాగేశ్వరరావు తెలిపారు. శనివారం మధిరలో జరిగిన ఆ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రయాణికులను సురక్షితంగా గమ్యస్థానాలకు తక్కువ సమయంలో చేర్చేందుకు వందేభారత్ రైళ్లను ప్రవేశ పెట్టడం జరిగిందన్నారు. ప్రధాని ఈ రైలును వర్చువల్‌గా ప్రారంభిస్తారని, ఈ రైలు ఈ నెల 15న మధ్యాహ్నం 1:57 గంటలకు మధిరలో ఆగుతుందని తెలిపారు. ఈ రైలుకు బీజేపీ జెండాలతో స్వాగతం పలికే కార్యక్రమం ఉంటుందని, నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో తరలిరావాలని కోరారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం


పూర్వ విద్యార్థులతో అలనాటి గురువులు

పెనుబల్లి: మండలంలోని లింగగూడెం ప్రభుత్వ పాఠశాల పూర్వ విద్యార్థులు శనివారం పాఠశాల ఆవరణలో అపూర్వ సమ్మేళనం నిర్వహించారు. పాఠశాలలో 1980 నుంచి 2008వ సంవత్సరం మధ్య కాలంలో పాఠశాలలో విద్యను అభ్యసించిన పూర్వ విద్యార్థులు పెద్ద ఎత్తున హాజరై 40 ఏళ్ల నాటి పాత జ్ఞాపకాలను చిన్ననాటి మిత్రులతో కలిసి గుర్తుకు తెచ్చుకుని ఆనందంతో గడిపారు. వారికి విద్యాబుద్ధుల నేర్పిన ఉపాధ్యాయులను సన్మానించారు. కార్యక్రమంలో పూర్వ ఉపాధ్యాయులు కొండబోలు వెంకటేశ్వరరావు, మునేశ్వరరావు, జగన్‌మోహన్‌రావు, స్థానిక నాయకులు రామారావు, నర్సింహారావు, సుధాకర్, అజిత్ తదితరులు ఉన్నారు.

నిత్యావసరాలు పంపిణీ


నూతన వస్త్రాలు పంపిణీ చేస్తున్న సర్పంచ్ ఉదయలక్ష్మీ, జనకీరామ్ దంపతులు

సత్తుపల్లిరూరల్: అనునిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచే పంచాయతీ సిబ్బందికి శనివారం సర్పంచ్ సాధు ఉదయలక్ష్మి, జానకిరామ్ దంపతులు నూతన వస్త్రాలు, నిత్యావసర వస్తువులు అందజేసి సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. సంక్రాంతి సంబురాలను కొత్తబట్టలు తరలించి అందరితో సమానంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు.

దివ్యాంగులకు దుప్పట్లు, చీరలు పంపిణీ

సత్తుపల్లిరూరల్: వైఎస్సార్ తెలంగాణ పార్టీ సత్తుపల్లి మండలాధ్యక్షుడు శ్రీరామ వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో శనివారం మండలంలోని గంగారం జలగంనగర్‌లో దివ్యాంగులకు, వృద్ధులకు ఇంటింటికి వెళ్లి చీరలు, దుప్పట్లు, పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో భాను ప్రసాద్, రాము, మోదుగు జాన్, బాబీ, భరత్ పాల్గొన్నారు.

ఘనంగా గోదాదేవి కల్యాణం


సత్తుపల్లిటౌన్: గోదాదేవి కల్యాణం


కల్లూరు వేణుగోపాలస్వామి, గోదాదేవి కల్యాణ మహోత్సవం


ముదిగొండ: ముత్తారం ఆలయంలో..

చింతకాని: మండల కేంద్రంలోని శ్రీ చెన్నకేశవస్వామి దేవాలయ ఆవరణలో శనివారం చెన్నకేశవస్వామి, గోదాదేవి కల్యాణాన్ని ఆలయ అర్చకులు ఫణిహారం శ్రీనివాసాచార్యులు భక్తి శ్రద్ధలతో అత్యంత వైభవంగా నిర్వహించారు. స్వామివారి కల్యాణంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని పూజలను నిర్వహించారు. అర్చకులు గోదాదేవి కల్యాణం విశిష్టతను భక్తులకు వివరించారు. ఆలయంలో భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తల మండలి చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వర్లు, ఆలయ మేనేజర్ చుండూరు రామకోటేశ్వరరావు, గ్రామసర్పంచ్ సుభద్ర, రైతుబంధు సమితి మండల కన్వీనర్ మనోహర్‌బాబు, ఆలయ జూనియర్ అసిస్టెంట్ నాగరాజు, ఆలయ సిబ్బంది నాగార్జున్, రామయ్య, అర్చకులు గోపి, కృష్ణమాచార్యులు, ఆలయ కమిటీ సభ్యులు, గ్రామపెద్దలు తదితరులు పాల్గొన్నారు.

ముదిగొండ: మండలంలోని ముత్తారం సీతారామచంద్రస్వామి ఆలయంలో శనివారం గోదాదేవి కల్యాణం అంగరంగ వైభవంగా ఆలయ ప్రధాన అర్చకులు వాసుదేవాచార్యులు, శ్రీనివాసాచార్యులు నిర్వహించారు. ఈ పూజ కార్యక్రమంలో ముఖ్యమంత్రి కేసీఆర్ వ్యక్తిగత సహాయకులు వనం జ్వాలానరసింహారావు దంపతులు పాల్గొని పూజలు చేశారు.

ఘనంగా శ్రీగోదారంగనాథుల కల్యాణం..

సత్తుపల్లిటౌన్: పట్టణంలోని శ్రీగీతాజ్ఞాన మందిరంలో గల శ్రీపార్థసారథి స్వామి ఆలయంలో ధనుర్మాస ఉత్సవాల ముగింపు సందర్భంగా శ్రీ గోదాదేవి రంగనాథుల కల్యాణ మహోత్సవం శనివారం వైభవంగా జరిగింది. ప్రముఖ ప్రవచన కర్త ఎన్‌సీహెచ్ రామకృష్ణమాచార్యులు ఆధ్వర్యంలో కల్యాణఘట్టాన్ని ఘనంగా నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నప్రసాద వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ నిర్వాహకులు వెంకటేశ్వరరావు, వెంకటనర్సయ్య, లీలాకృష్ణ, గుప్తా, పురుషోత్తమ రావు, రాఘవయ్య, భక్తులు పాల్గొన్నారు.

సత్తుపల్లిరూరల్: మండలంలోని బేతుపల్లి రామాలయంలో శ్రీగోదాదేవి రంగనాథుల కల్యాణ మహోత్సవం సర్పంచ్ శ్రీనివాసరావు, మాధవి దంపతుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. గ్రామంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి కల్యాణ మహోత్సవాన్ని తిలకించారు.

వేణుగోపాలస్వామి, గోదాదేవి కల్యాణం..

కల్లూరు: కల్లూరులోని సంతాన వేణుగోపాలస్వామి దేవాలయంలో శనివారం వేణుగోపాలస్వామి, గోదాదేవి కల్యాణ మహోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఆలయ ఈఓ ఎస్‌వీడీ ప్రసాద్, ఆలయ ప్రధాన అర్చకులు సౌమిత్రి రామాచార్యుల ఆధ్వర్యంలో వేద మంత్రాల నడుమ వైభవంగా స్వామి కల్యాణ మహోత్సవం జరిగింది. భక్తులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

పందెం పరుగులు..

- ఆంధ్రావైపు పందెం రాయుళ్లు
- కోడిపందేలు, పేకాటలతో జూదం


కోడి పందేలు నిర్వహిస్తున్న దృశ్యం

సత్తుపల్లి: సంక్రాంతి వచ్చిందంటే చాలు జూదం పురివిప్పుతుంది. బోగి, సంక్రాంతి, కనుమ మూడురోజులు పందెం రాయుళ్లు ఆంధ్రా వైపు పరుగులు పెడతారు. సత్తుపల్లి నియోజకవర్గం ఆంధ్రా సరిహద్దుల్లో ఉండటంతో ఈ ప్రాంతంలో పందెలా సంస్కృతి కన్పిస్తుంటుంది. సత్తుపల్లి ప్రాంతానికి చెందిన ప్రముఖులు ఆయా ప్రాంతాల్లో పందెం బిర్రులు ఏర్పాటు చేయటంతో పందెం రాయుళ్లు ఆ బిర్రులకు వెళ్లేందుకు ఆసక్తి చూపిస్తుంటారు. శీతానగరం, గురుభట్లగూడెం, రాఘవాపురం, చింతంపల్లి గ్రామాలలో చిన్నచిన్నపందెలు జరుగుతుంటాయి. పెద్దపెద్ద పందెలు వీక్షించేందుకు ఏలూరు జిల్లా దెందులూరు నియోజకవర్గం కొండరాయిపాలెం వెళ్తున్నారు.

క్షణాల్లో జేబులు ఖాళీ..

పంటలు పండి సిరులు ఇంటికొచ్చే వేళ పందెంతో జూదరులు క్షణాల్లో జేబులు ఖాళీ చేసుకున్న సంఘటనలు మనకు కన్పిస్తుంటాయి. కోడి పందాలు ఓ వైపు జరుగుతుండగానే మరో వైపు లోనబైటా(పేకాట) లక్షల్లో పందాలు జరుగుతుంటాయి. గుంటాట, నంబర్లు ఆట జూదం నడుస్తుంది. రాత్రి వేళల్లో ఫ్లడ్‌లైట్ వెలుగుల్లో తెల్లవారుజాము వరకు సాగుతుంది.

పసందైన విందు..

చిన్న చిన్న బిర్రుల వద్ద పందెం రాయుళ్లకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా బిర్యానీ, మద్యం విక్రయాలు చేస్తారు. పెద్దబిర్రుల వద్ద పందెం రాయుళ్లకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా కుర్చీలు, సోఫాలతో సీటింగ్ ఏర్పాట్లు చేస్తారు. రాత్రి తోటల్లో పసందైన వంటకాలతో విందు భోజనం ఏర్పాటు చేస్తారు. వీటిని ఆస్వాదించేందుకు దూరప్రాంతాల నుంచి వీఐపీలు, అధికారులు, ప్రజాప్రతినిధులు వస్తుంటారు.

బీఆర్‌ఎస్ సభకు ప్రజలు అధిక సంఖ్యలో రావాలి


కొణిజర్ల: మాట్లాడుతున్న ఖమ్మం ఎంపీ నామా పక్కన ఎమ్మెల్యేలు రాములు నాయక్, క్రాంతి కిరణ్

వైరా/కారేపల్లి/కొణిజర్ల: ఈ నెల 18న ఖమ్మంలో జరిగే బీఆర్‌ఎస్ ఆవిర్భావ సభకు ప్రతి గ్రామ పంచాయతీలో, మున్సిపాలిటీలోని ప్రతి వార్డు నుంచి భారీగా బీఆర్‌ఎస్ కార్యకర్తలు తరలి రావాలని ఖమ్మం ఎంపీ నామా నాగేశ్వరరావు, వైరా ఎమ్మెల్యే రాములు నాయక్, ఆంథోల్ ఎమ్మెల్యే చంటి క్రాంతికిరణ్ అన్నారు. శనివారం రాత్రి వైరా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం, కారేపల్లి వైఎస్‌ఎన్ గార్డెన్‌లో నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో, కొణిజర్ల మండలంలోని బస్వాపురం కనకదుర్గమ్మ గుడి వద్ద ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో వారు మాట్లడారు. బీఆర్‌ఎస్ ఆవిర్భవించిన తర్వాత జరిగే బీఆర్‌ఎస్ తొలి బహిరంగ సభ ఖమ్మంలో ఏర్పాటు చేయడం ఖమ్మం జిల్లా ప్రజలకే గర్వకారణమని, ఈ బహిరంగ సభను విజయవంతం చేయడానికి బీఆర్‌ఎస్ కార్యకర్తలు సైనికుల్లా పని చేయాలని తెలిపారు. వైరా మండలం నుంచి సభకు తరలించే ఏర్పాట్ల పై ఆయన రివ్యూ నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో ఎమ్మెల్యే లావుడ్యా రాములునాయక్, మార్క్‌ఫెడ్ రాష్ట్రవైస్ చైర్మన్ బొర్రా రాజశేఖర్, విద్యాశాఖ మౌళిక వసతుల సంస్థ రాష్ట్ర చైర్మన్ శ్రీధర్‌రెడ్డి, వైరా మున్సిపల్ చైర్మన్ సూతకాని జైపాల్, వైస్‌చైర్మన్ సీతారాములు, ఎంపీపీలు పావని, శకుంతల, వైస్ ఎంపీపీ శ్రీనివాసరావు, రైతు బంధు జిల్లా కన్వీనర్ నల్లమల వెంకటేశ్వర్లు, జెడ్పీటీసీ కనకదుర్గ, ఏఎంసీ చైర్మన్ బీడీకే రత్నం, ఆయా పంచాయతీల సర్పంచ్‌లు, మున్సిపల్ కౌన్సిలర్లు, బీఆర్‌ఎస్ మండల అధ్యక్ష, కార్యదర్శులు పెద్దబోయిన ఉమాశంకర్, ఇస్లావత్ బన్సిలాల్, బీఆర్‌ఎస్ నాయకులు పాల్గొన్నారు.

కనకదుర్గమ్మ గుడిలో పూజలు..

కొణిజర్ల: సభకు ముందు ఎంపీ నామా, ఎమ్మెల్యేలు రాములునాయక్, క్రాంతికిరణ్‌లు స్థానిక కనకదుర్గమ్మ గుడిలో పూజలు నిర్వహించారు. ఆలయ ధర్మకర్తలు, పూజారీలు ఆలయ మర్యాదలతో వారికి ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో మౌళిక వసతుల కల్పన అభివృద్ధి సంస్థ చైర్మన్ శ్రీధర్‌రెడ్డి, రైతు బంధు సమితి జిల్లా అధ్యక్షుడు నల్లమల వెంకటేశ్వరరావు, జెడ్పీటీసీ సభ్యురాలు కవిత, బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు చిరంజీవి, స్థానిక బీఆర్‌ఎస్ నాయకులు పాల్గొన్నారు.

రక్తదాన శిబిరం


రక్తదానం చేస్తున్న యూత్ సభ్యులు

తల్లాడ: తల సేమియా వ్యాధిగ్రస్తుల సహాయార్థం తల్లాడ మండలం మిట్టపల్లి గ్రామంలో శనివారం రక్తదాన శిబిరం నిర్వహించారు. అంబేడ్కర్ యూత్, సంకల్ప సేవా సంస్థ ఆధ్వర్యంలో రక్తదానం 56 మంది రక్తదానం చేశారు. కార్యక్రమంలో పి.రవిచంద్రకుమార్, యన్నం శ్రీనివాసరెడ్డి, పి.లాలయ్య, కొండా బాలక్రిష్ణ, రాజేష్, ఆదాం, వినోద్, రాందాసు, ప్రశాంత్, బసవయ్య, నిఖిల్, నవీన్, దిలీప్ పాల్గొన్నారు.

మాజీ సర్పంచ్ విగ్రహాన్ని ఆవిష్కరించిన 'తుమ్మల'


మాట్లాడుతున్న మాజీ మంత్రి తుమ్మల

తల్లాడ: మండలంలోని అంజనాపురం మాజీ సర్పంచ్ గురజాల రామారావు విగ్రహాన్ని మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు శనివారం ఆవిష్కరించారు. ఇటీవల రామారావు అనారోగ్యంతో మృతి చెందారు. ఆయన దశ దిన కర్మసందర్భంగా విగ్రహాన్ని ఆవిష్కరించారు. అనంతరం జరిగిన సభలో ఆయన పాల్గొని మాట్లాడారు. రామారావు గ్రామాభివృద్ధికై పాటుపడతాడని తెలిపారు. కార్యక్రమంలో నాయకులు కృష్ణమూర్తి, వీరారెడ్డి, లక్ష్మీనారాయణ, సర్పంచ్ విద్యాసాగర్, ఎంపీటీసీ ప్రభాకర్‌రావు, రఘుపతిరెడ్డి, లక్ష్మణ్‌రావు, వెంకటేశ్వర్లు, రాంబాబు, హరీష్, అప్పలరాజు, బాస్కర్‌రావు, కృష్ణయ్య, వెంకటయ్య, శ్రీనివాసరావు, నాగేశ్వరరావు పాల్గొన్నారు.

ప్రమాదాల నివారణపై అవగాహన


రోడ్డు భద్రతపై అవగాహన కల్పిస్తున్న అధికారులు

వైరా: వైరా నియోజకవర్గంలోని పోలీస్‌స్టేషన్ ఎదురుగా ఏవీపీ హెచ్‌జీ ఇన్‌ఫ్రా ఇంజనీరింగ్ లిమిటెడ్ వారి ఆధ్వర్యంలో రహదారి భద్రత జీవితానికి రక్ష కార్యక్రమాన్ని చేపట్టారు. ఎస్సై వీర ప్రసాద్, కంపెనీ ప్రతినిధులు వైభవ్ పాటిల్, అభయపరాత్కర్లు పాల్గొని రహదారి ప్రమాదాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్సై వీర ప్రసాద్ మాట్లాడారు. మద్యం సేవించి వాహనాలు నడపొద్దన్నారు. వాహనదారులకు అవగాహన కల్పించేందుకు కరపత్రాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఏవీపీ మనేంద్ర వాజ్‌పాయ్, సురేష్‌నాయక్, వివేక్ ఇంగోలి, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

ముగ్గుల పోటీల విజేతలకు బహుమతులు


వైరా: విజేతకు బహుమతి అందిస్తున్న నిర్వాహకులు


కల్లూరురూరల్: ముగ్గులు వేస్తున్న మహిళలు


ఎర్రుపాలెం: బంజరలో..

వైరా: వైరా మున్సిపాలిటీ పరిధిలోని 9వ వార్డు లీలాసుందరయ్యనగర్‌లో సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకుని ఫ్రెండ్స్ యూత్ వారి ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు నిర్వహించారు. పలువురు మహిళలు ముగ్గులు వేసి తమ నైపుణ్యాలు ప్రదర్శించారు. అనంతరం విజేతలకు బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ పాత్రికేయులు కృష్ణారావు, సూర్యప్రసాద్, నాయకులు రంగారావు, సీతారాములు, సంతోష్, బుచ్చిరామారావు, నాగేశ్వరరావు, మనోహర్, సైదులు, సురేందర్ పాల్గొన్నారు,

కొణిజర్ల: మన సంస్కృతి సాంప్రదాయాలను గుర్తుపెట్టుకుని పాటించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని సీపీఐ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు యర్రా బాబు అన్నారు. సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకుని మండలంలోని తనికెళ్లలో సీపీఐ ఆధ్వర్యంలో సీపీఐ కార్యాలయం ఎదుట మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. అనంతరం విజేతలకు బహుమతులు అందజేశారు. పోటీల్లో పాల్గొన్న ప్రతి ఒక్కరికీ ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకుల యాసా వెంకటేశ్వరరావు, గడల శ్రీను, మంచికంటి వెంకటేశ్వర్లు, కొణపర్తి విష్ణుమూర్తి తదితరులు పాల్గొన్నారు.

ఎర్రుపాలెం: మండలంలోని బంజర గ్రామంలో సంక్రాంతి పర్వదినం సందర్భంగా శనివారం నెహ్రూ యువజన కేంద్రం సహకారంతో కిండ్లి రూరల్ వెల్ఫేర్ సొసైటీ చైర్మన్ వేమిరెడ్డి అనూష ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు, డిబైట్ కాంపిటేషన్స్, డాన్స్ పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో గెలుపొందిన మహిళలకు, యువతకు బహుమతులను స్థానిక సర్పంచ్ బాణోత్ రంగా, సొసైటీ సభ్యులు వేమిరెడ్డి కృష్ణారెడ్డి, రమేష్, పుల్లారెడ్డి, రవినాయక్, దేవానాయక్‌లు అందచేశారు. యువత అన్ని రంగాల్లో బాగా రాణించాలని ఆకాంక్షించారు.స్వామి వివేకానందుని జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలని చెప్పారు.

ముదిగొండ: మండలంలోని గోకినేపల్లిలో సంక్రాంతి ముగ్గుల పోటీలు శనివారం నిర్వహించారు. గ్రామంలో ఉత్సాహంగా మహిళలు పాల్గొని ముగ్గులు వేశారు. పోటీల్లో గెలిచిన వారికి మున్సిపల్ అధికారి నవీన్ ముఖ్య అతిథిగా హాజరై మహిళలకు బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ క్రాంతి, బీఆర్‌ఎస్ జిల్లా నాయకులు శ్రీనివాస్‌యాదవ్, వీరబాబు, గురునాథం, సత్యం, శ్రీను, తిరుపతిరావు, నీరజ, కల్యాణి, విజయలక్ష్మి, సంధ్యారాణి, నిరోష, స్వాతి, వాణి పాల్గొన్నారు.

కల్లూరు రూరల్: కల్లూరు మండలం యజ్ఞనారాయణ పురంలో ఐద్వా వ్యవసాయ కార్మికసంఘం ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు నిర్వహించి, విజేతలకు ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి మాచర్ల భారతి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి తన్నీరు కృష్ణవేణి, రైతు సంఘం మండల కార్యదర్శి వెంకటేశ్వరావు, వ్యవసాయకార్మికసంఘం జిల్లా సహాయ కార్యదర్శి కృష్ణార్జునరావు, హనుమంతరావు, శ్రీనివాసరావు, కనకయ్య, అజయ్‌కుమార్, పుల్లయ్య పాల్గొన్నారు.


ముదిగొండ: గోకినేపల్లిలో..


కొణిజర్ల: విజేతలకు బహుమతులు అందజేస్తున్న నాయకులు

సంభాని చంద్రశేఖర్ జన్మదిన వేడుకలు


సత్తుపల్లిరూరల్: సత్తుపల్లిలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కేక్‌కట్ చేస్తున్న నాయకులు

సత్తుపల్లిరూరల్/తల్లాడ: సత్తుపల్లి నియోజకవర్గ, తల్లాడలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మాజీమంత్రి సంభాని చంద్రశేఖర్ జన్మదిన వేడుకలను కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించారు. కేక్‌కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రఘుపతి రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కాపా సుదాకర్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు కటికి కిరణ్, కిసాన్ సెల్ అధ్యక్షుడు ఎర్రి కృష్ణారావు, తల్లాడ పట్టణ అధ్యక్షుడు దగ్గుల నాగిరెడ్డి, భూక్యా అంజయ్య, నేలవెల్లి వెంకటయ్య, రోశయ్య, రమేష్, వెంకటేశ్వర్లు, దశరద్ నాయక్, ముజార్ పాషా, కాంతారావు, నరసింహారావు, కృష్ణార్జున్, రవి, మండల, పట్టణ అధ్యక్షులు శివవేణు, కొర్రపాటి సాల్మన్‌రాజు, గోళ్ల అప్పారావు, అలావత్ వెంకటేశ్వరరావు, జక్కుల ప్రభాకర్, కనపర్తి కుమారి,జొన్నలగడ్డ శ్రీనివాసరావు, రాయల కోటేశ్వరరావు, వెలిశాల వెంకటాచారి, గుంటూరు శివశంకర్ రావు, రేపాల నర్సింహులు, దేవళ్ల పెద్దిరాజు, పొదిలి శ్రీనివాసరావు, అబ్దుల్ నజీర్, ఖలీల్ రెహమాన్, హరిప్రసాద్‌రెడ్డి, మోరంపూడి సత్యం, కొంగర రామకృష్ణ, వేల్పుల ప్రసాద్ పాల్గొన్నారు.

కాలువలో పూడిక తీయించిన రైతులు


జేసీబీతో కాలువలో పూడిక తీస్తున్న దృశ్యం

వైరారూరల్: వైరా రిజర్వాయర్ ఎడమ కాలువ నుంచి లింగన్నపేట వెళ్లే బ్రాంచ్ కాలువలో పలు రకాల పిచ్చి చెట్లు, పూడిక, వ్యర్థాలు పేరుకుపోయి నీరు పారేందుకు వీలు లేకుండా ఉంది. దీంతో లింగన్నపేట గ్రామ రైతులు యాసంగి సీజన్ సమీపిస్తున్న నేపథ్యంలో వారి పంట పొలాలకు సాగు నీటి అవసరాల కోసం శనివారం తమ సొంత నగదు వెచ్చించి జేసీబీ సాయంతో కాలువలో పేరుకుపోయిన పూడిక, వ్యర్థాలను తొలగించి కాలువకు మరమ్మతులు చేయించారు.